తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్
గురువారం
08 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 64
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం
న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

తరంగాలు–హైదరాబాద్,

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామికవేత్తల అవసరాలు,

-మిగతా 2 లో



# కొత్త సిటీ లక్ష్యంగా



స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం
ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి
తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపు
అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన

తరంగాలు–హైదరాబాద్,

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక

-మిగతా 2 లో

## బంగ్లాలో ఆగని హింసాకాండ



వేటాడి వెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు
ఊచకోతకు గురైన 29మంది మృతదేహాల గుర్తింపు
20మంది అవామీ లీగ్ నేతలుగా గుర్తింపు

ఢాకా,

బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం

-మిగతా 2 లో

## బీమా పాలసీలపై గతంలోనూ పన్నులు

దీనిపై అనవసర రాద్ధాంతం తగదన్ననిర్మలమ్మ
ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం

న్యూఢిల్లీ,

జీవిత, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో





## దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

యూపి, కేరళ, తమిళనాట అత్యధికంగా కల్తీ
పార్లమెంటుకు వెల్లడించిన నివేదిక

న్యూఢిల్లీ,
:దేశంలో కల్తీ పాల వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఉత్తరాది నుంచి దక్షిణాది రాష్ట్రాల వరకు పలు రాష్ట్రాల్లో క్రల్తీ పాల వ్యాపారం యథేచ్ఛగా నడుస్తున్నది. గత మూడేళ్లలో ఉత్తరప్రదేశ్, కేరళ, తమిళనాడుల్లో కల్తీ పాల విక్రయాలపై అత్యధిక కేసులు

-మిగతా 2 లో

## పాదయాత్రలో ప్రజల
# గుండె చప్పుడు విన్నా



- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్పిరిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తరంగాలు–ఆదిలాబాద్,

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి

-మిగతా 2 లో



## 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
వైరాలో లక్షమంది రైతులతో భారీ బహిరంగ సభ
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
ఉత్తమ్ సారథ్యంలో కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు

తరంగాలు–హైదరాబాద్,

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి

-మిగతా 2 లో

# నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే




- వినేశ్ ఫొగట్‌పై అనర్హత
- ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన
- పిటి ఉషతో కారణాలపై ఆరా

తరంగాలు–న్యూఢిల్లీ,

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రిఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన థ

-మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

(మొదటి తరువాయి)
వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ పక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

# కొత్త సిటీ లక్ష్యంగా

(మొదటి తరువాయి)
హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ పక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

(మొదటి తరువాయి)
పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

(మొదటి తరువాయి)
పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఉత్తమ్ తెలిపారు. అక్కడే భోజనాలు చేసి వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని అన్నారు. అంతకుముందే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను రేవంత్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోందని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను జాతికి అంకితం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వైరాలో లక్ష మంది రైతులతో బహిరంగ నిర్వహిస్తామని తెలిపారు. సభా స్థలాన్ని ఖమ్మం కలెక్టర్ ముజ్మమిల్‌ఖాన్, ఖమ్మం సీపీ సునీల్‌దత్ తదితరులతో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా ఆగస్టు 5న సాగర్ జలాలను విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కవైపు కృష్ణా జలాలు, మరోవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ సహా ఖమ్మం జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రవహించ నున్నాయని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీకి సంబంధించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి వైరా సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారని చెప్పారు. ఆగస్టు 15న రైతు దినోత్సవంగా జరుపుకోబోతున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత ప్రాంతంలో సీఎం బహిరంగ సభ నిర్వహించేందుకు ఆయన కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.

# నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే

(మొదటి తరువాయి)
నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

# దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

(మొదటి తరువాయి)
నమోదయ్యాయి. ప్రస్తుతం ఇంకా దేశంలో కల్తీ పాల వ్యాపారం కొనసాగుతూనే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పింది. గడిచిన మూడేళ్లలో యూపీ, కేరళ, తమిళనాడులో ఎక్కువగా కల్తీ పాల విక్రయం కేసులు నమోదైనట్లు పేర్కొంది. 2023-24లో యూపీలో 16వేలకుపైగా నమూనాలను పరిశీలించగా నమూనాలు పాజిటివ్‌గా వచ్చాయి. ఆయా నమూనాలు ప్రమాణాలకు అనుగుణంగా లేవు. తమిళనాడులో 2,200పైగా కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో 1,300 కేసులు రికార్డయ్యాయి. 2022-23, 2021-22 సంవత్సరాల్లోనూ ఈ మూడు రాష్ట్రాల్లోనే అత్యధికంగా కల్తీ పాల కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు బిహార్, హర్యానా, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లోనూ కల్తీ పాలకు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. దేశంలోని ఐదు రాష్ట్రాలు మాత్రమే 52 శాతం పాలను ఉత్పత్తి చేస్తున్నాయి. నాబార్డ్ డేటా ప్రకారం.. ఆ రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. పాల ఉత్పత్తిలో రాజస్థాన్ దేశంలోని ముందువరుసలో ఉన్నది. ఇక్కడ పశుపోషణ ఎక్కువగా ఉండడంతో పాల ఉత్పత్తి సైతం ఎక్కువగా జరుగుతున్నది. 2023 సంవత్సరానికి సంబంధించిన నాబార్డ్ డేటా ప్రకారం.. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పాలలో 15.05శాతం రాజస్థాన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నది. యూపీలో 14.93 శాతం పాల ఉత్పత్తి జరుగుతున్నది. 8.06 శాతం పాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాత గుజరాత్, ఏపీ నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచాయి.

# బంగ్లాలో ఆగని హింసాకాండ

(మొదటి తరువాయి)
ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు.

# బీమా పాలసీలపై గతంలోనూ పన్నులు

(మొదటి తరువాయి)
ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన ఫైనాన్స్ బిల్లు, 2024కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. రియల్ ఎస్టేట్ రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిబంధనలను ఈ బిల్లులో సవరించారు. పాత, కొత్త విధానంలో ఏది ప్రయోజనకరమమైతే అది ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. 2024-25 బడ్జెట్‌లో 20 శాతంగా ఉన్న ఎల్‌టీసీజీని 12.5 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటును తొలగించారు. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వ్యతిరేకత వ్యక్తమైన వేళ..÷నాన్స్ బిల్లులో ఆ మేర సవరణలు చేశారు. మొత్తం 45 సవరణలతో మూజువాణి ఓటుతో బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. తదుపరి రాజ్యసభలో దీనిపై చర్చిస్తారు. రాజ్యాంగం ప్రకారం.. ద్రవ్య బిల్లులను తిరస్కరించే అధికారం ఎగువ సభకు లేదు. కాబట్టి బిల్లు ఆమోదం పొందడం లాంఛనం కానుంది.

## కన్నేటి వెంకన్నకు తంబూరు దయాకర్ రెడ్డి నివాళులు





**తరంగాలు/పాలేరు ఆర్సి:-** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## జూకల్ ఉన్నత పాఠశాలలో తిథి భోజనం 2.



**తరంగాలు /భూపాల్ పల్లి:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న తిథి భోజనం కార్యక్రమంలో భాగంగా రేపాక గ్రామానికి చెందిన పొనగంటి సమ్మయ్య తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని జూకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 250 మందికి సంపూర్ణ భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొప్పుల కావ్య , సభ్యులు నూనేటి సోమలత పుట్టపాక శ్వేత, గడల జ్యోతి, సూర శ్రీదేవి, శనిగరపు సుజాత, నూనేటి లావణ్య ,ఏలగొండ లత ,బండారి లత, చిదురాల రజిత, దేవుని పరమేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో సైతం స్వచ్ఛదనం పచ్చదనం





**-3 వ వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్**
**-మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న కౌన్సిలర్ పరమేష్**
**-ప్రత్యేక శ్రద్ధతో వార్డులో నిరంతరం కార్యక్రమాలు**
**-3వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పరుగులు**

**పినపాక /తరంగాలు** కొత్తగూడెం మున్సిపాలిటీ మూడో వార్డులో భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వార్డు అభివృద్ధి లక్ష్యంగా మూడో వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు నిర్వహణలో భాగంగా 5'6 వ తారీకులలొ పట్టణాల్లో పారిశుద్ధ కార్మికులు అధికారులు మహిళా సంఘాలు యువత అందరితో కలిసి అంగన్వాడి సెంటర్లు బస్టాండ్లు హెల్త్ సెంటర్లు తదితర ప్రదేశాలలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇంటింటికి తడి పొడి చెత్తను వేరు చేసే విధానము మన ఊరిని మనము ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో ర్యాలీల ద్వారా నిర్వహించి పారిశుద్ధం తడి చెత్త పొడి చెత్త సేకరణ రోడ్డు కాలువల పరిశుభ్రమైన కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కోసం సమావేశాలు నిర్వహించడం జరిగింది. పట్టణాల్లో ఉన్న వార్డులో ఉన్న అన్ని త్రాగునీరు ట్యాంకులు శుభ్రపరచడం యువత వయోవృద్ధులు మహిళలతో వాకింగ్ పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇంకుడు గుంతలు లేని ఇల్లను గుర్తించి తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల ఏర్పాటును నిర్వహించడం జరిగిందని వార్డులో మొక్కలను నాటడం జరిగింది ఆగస్టు ఏడో తారీకు బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం మూడో రోజు కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో మురికి కాలువలో పూడికలు తీసే పనులు నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు ప్రజలకు వివరించడం రహదారుల మధ్య ఏర్పడిన గుంతలను గుర్తించి వాటిని పూడ్చడం పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మూడో వార్డులో ప్రతి ఇంటింటికి తిరుగుతూ పారిశుద్ధంపై అవగాహన కల్పించడం భారీ వర్షాలు కురుస్తుండడంతో కరెంట్ పోల్స్ ను ముట్టుకోవద్దని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఇది మన బాధ్యతగా ప్రతి ఒక్కరు మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రపరచుకోవాలని వారు ప్రజలను కోరినారు. మూడో వార్డు చాలా పెద్ద వార్డు 14 బస్తీలుగా విభజింపబడి ఉందని అన్నారు. ఈ ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వార్డు అభివృద్ధి లక్ష్యంగా మూడవ వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్ పరుగులు పెట్టిస్తున్నారని ఇటువంటి కౌన్సిలర్ నాయకులు వార్డుకుండం అదృష్టమని ఈ సందర్భంగా కౌన్సిలర్ అభినందించిన స్పెషల్ ఆఫీసర్ రమేష్. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మూడవ వార్డు స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఆర్ పి అనురాధ జవాన్ రవి కార్మికులు కుమార్ లక్ష్మి స్వరూప లక్ష్మి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘరానా మోసం.. రూ.5 కోట్లు అప్పు ఇస్తామని నమ్మించి, 60 లక్షలతో పరార్..!





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడలో సంచలనం కలిగించే ఘరానా మోసం వెలుగు చూసింది. ఐదు కోట్ల రూపాయలు అప్పు ఇస్తామని చెప్పి నమ్మబలికి 60 లక్షల రూపాయలతో పరారైన సంఘటన చోటుచేసుకుంది. చాకచక్యంగా,మిర్యాలగూడ పోలీసులు చేదించారు. బుదవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం. హైదరాబాదులోని చందానగర్ కు చెందిన సమీర్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు. అతడు హైదరాబాద్ తో పాటు నిజామాబాద్ లో కూడా వ్యాపారం చేస్తాడు. ఆయనకు అత్యవసరంగా 5 కోట్ల రూపాయలు అవసరమై శ్రీకాంత్ అనే మధ్యవర్తి ద్వారా మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ కు చెందిన కండెల గణేష్, మల్లికార్జునులను సంప్రదించారు. వారు ఐదు కోట్ల రూపాయలు అప్పుగా ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకొని ముందుగా జులై 31 వ తేదీన అబ్దుల్ సమీర్ ను నమ్మించడానికి 90 లక్షల రూపాయలు ఇచ్చివారి వద్ద నుండి బ్లాక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి కాగితాలు తీసుకున్నారు. ఆ తర్వాత సమీర్ ఐదు కోట్ల రూపాయల గురించి గణేష్, మల్లికార్జునులను సంప్రదించగా ఈనెల 5వ తేదీన సోమవారం తాము మొదటగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు తీసుకొని వాటితో పాటు తాము ఇవ్వబోయే ఐదు కోట్ల రూపాయల అప్పుకు వడ్డీగా మరో 60 లక్షల రూపాయలు తీసుకొని మిర్యాలగూడకు రావాల్సిందిగా చెప్పారు. దాంతో సమీర్ తన వ్యాపార భాగస్వాములతో కలిసి ఈనెల 6వ తేదీన సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు మిర్యాలగూడ గాంధీ నగర్ లో ఉన్న వీరన్న ఇంటికి వచ్చారు. సమీర్ తో పాటు మొదట నిందితులు అప్పుగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు మరియు ఇవ్వబోయే ఐదు కోట్ల రూపాయలకు వడ్డీగా 60 లక్షల రూపాయలు విడివిడిగా మొత్తం ఒక కోటి 50 లక్షలతో వచ్చారు. ముందుగా పథకం ప్రకారం గాంధీ నగర్ లో వీరన్న ఇంటి వద్ద ఉన్న నిందితులు గణేష్,మల్లికార్జున్, విజయ్, రాజు, గంగమ్మ, అనుపమ, వెంకటమ్మ, వీరమ్మ లు సమీర్ తో పాటు అతని స్నేహితులతో మాట్లాడి మొదటి వారి వద్ద నుండి తాము వడ్డీగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు తీసుకొని వారి వద్ద నుంచి తీసుకున్న చెక్కులు ప్రామిసరీ నోట్లు ఇంటి కాగితాలు తిరిగి ఇచ్చేశారు. అప్పుగా ఇస్తానన్న ఐదు కోట్ల రూపాయల గురించి అడగగా నిందితులు ఐదు కోట్లకు ముందుగా ఇవ్వాల్సిన 60 లక్షల రూపాయల వడ్డీని ఇవ్వాల్సిందని కోరారు. వడ్డీగా తీసుకొచ్చిన 60 లక్షల రూపాయలు చూపెడుతుండగా హఠాత్తుగా నిందితులు కండెల గణేష్, మల్లికార్జున్, విజయ్, రాజు, మిగతా వారితో కలిసి దాడి చేసి 60 లక్షల రూపాయల బ్యాగుతో పారిపోయారు. ఆ తర్వాత సమీర్ అతని స్నేహితులు చేరుకొని వెంబడించే ప్రయత్నం చేయగా మిగతా నిందితులు గంగమ్మ, అనుపమ, వీరమ్మ, వెంకటమ్మలు కూడా రాళ్లతో దాడి చేసి వాళ్లు కూడా పారిపోయారు. కాగా నేరానికి సంబంధించిన మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో నేరం జరిగిన స్థలానికి వెళ్లి వెంటనే డిఎస్పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున, రూరల్ ఎస్సై నరేష్, సిబ్బంది సహకారంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మంగళవారం ఉదయం 10:30 గంటలకు నిందితులలో అనుపమ, వీరమ్మ, గంగమ్మలను పట్టుకున్నారు. వారి దగ్గర నుంచి 60 లక్షల రూపాయలతో స్వాధీనం చేసుకున్నారు. నిందితులలో గణేష్, మల్లికార్జున్, విజయ్, రాజు, వీరన్న, గంగమ్మ లు పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.మిర్యాలగూడలో సంచలనం కలిగించిన భారీ నేరాన్ని డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో 24 గంటల్లోనే మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ సుధాకర్, ఎస్సై శేఖర్, సిబ్బంది, టూ టౌన్ సిఐ నాగార్జున, ఎస్సై నరేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఏల్చిరెడ్డి పల్లి పాఠశాలలో ఆరోగ్య శిబిరం



**పినపాక /తరంగాలు** పినపాక మండల పరిధిలోని ఏల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గ భవాని నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ వైద్య శిబిరం లో సుమారుగా 40 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు . ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్యశాలలో సంప్రదించాలని , పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారని , 24 గంటలు ఆస్పత్రిలో వైద్య సేవలు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ దుర్గ భవాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ హన్మంతు, అసిస్టెంట్ వెంకట్, ప్రవీణ్ ఆశ వర్కర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో అందరూ భాగస్వాములు కండి

**-ఏసీపి నందిరాం నాయక్**



**తరంగాలు/వరంగల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వరంగల్ ఏసీపి నందిరాం నాయక్ అన్నారు. బుధవారం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా భద్రకాళి దేవాలయ ఆవరణలో వరంగల్ ఏసీపి నందిరాం నాయక్,మట్టెవాడ సిఐ టీ గోపి తమ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సీఐ తుమ్మ గోపి, పోలీస్ స్టేషన్ సిబ్బంది భద్రకాళి ఆలయ సూపర్డెంట్ అద్దంకి విజయ్ కుమార్,కాకతీయ మెడికల్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఇంటి వద్దకే తపాలా సేవలు





**-పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ఐపీఓ రామూర్తీ,**

**- మార్నింగ్ ఎం ఓ సత్యనారాయణ, సుధీర్**

**-పోస్టల్ సేవల సద్వినియోగం చేసుకోవాలన్న ఉప్పాక పంచాయతీ సెక్రటరీ**

**పినపాక /తరంగాలు**

పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని,ఇంటి వద్దకే పోస్టల్ సేవలను కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా తీసుకొని వస్తుందని పోస్టల్ ఐపీఓ రాంమ్మూర్తి అన్నారు. బుధవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ముందుగా పోస్టల్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ పోస్టల్ శాఖ మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన పోస్టల్ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పోస్టల్ శాఖ ద్వారా అందించే సేవలను ఐపీఓ రాంమూర్తి వివరించారు . ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతా 250 రూపాయలతో ప్రారంభించవచ్చుని,1లక్ష 50 వేలు మించకుండా పొదుపు చేసుకోవచ్చన్నారు. వీటితోపాటు టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసాన్ వికాస పత్రం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, సేవింగ్ బ్యాంక్ అకౌంట్, ఐపిపిబి ,జిఎజి 10 లక్షల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సేవల గురించి వివరించారు. 520 రూపాయలు చెల్లిస్తే 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సైతం పోస్టల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉందని తెలియజేశారు. అనంతరం ఐపిఓ రామూర్తీ మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో పోస్టల్ కార్యాలయాలను ప్రారంభించిందని ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పోస్టల్ కార్యాలయాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని అకౌంట్ కావాలంటే పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి తీసుకోవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో పినపాకా కరగూడెం మణుగూరు మండల పోస్టల్ ఉద్యోగులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి నీటిని విడుదల చేయండి.

**-ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు.**

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ, డి ఈ, ఏ ఈ , మరియు ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి ప్రతీ ఎకరాకు నీటిని అందించాలి. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతీ కాలువ ప్రతీ కెలాను విడుదల చేయండి అలాగే ఏదైనా కాలువాలు చెట్లు మొలచి, చెత్త అధికంగా ఉండి నీటి సరఫరా ఆగిపోతే వెంటనే అలాంటి కాలువలను గుర్తించి శుభ్రపరచండి అని ఆదేశించారు. రైతులు ఎవ్వరూ ఇబ్బంది పడకుండా వారికి సహకరించాలని అన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా వినతి పత్రం

**-మంద శివ మాదిగ**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**




కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపు మేరకు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 5,6,7 తేదీలలో అన్ని మండలల్లో ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట నిరసన & ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించాలని. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక ముని కుమార్ పిలుపునివ్వడం జరిగిందని. అందులో భాగంగా మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించడం జరిగింది.. అందులో భాగంగా ముఖ్య అతిథిగా ఎడ్ల రమేష్ కుమార్ బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. పులి జితేందర్. ఆవురేండ్ల ప్రభాకర్. మోతే రాంబాబు.. వెంకటరత్నం. బంగారి.. పాత కోటి సైదులు.. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ అటెండర్ల వేతనాలు పెంచాలని ముఖ్యమంత్రి కి లేఖ

**-జాజుల లింగంగౌడ్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



గత 14 సంవత్సరాలుగా రోజుకు రూ.174 చొప్పున నెలకు రూ.5,200 వేతనంతో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కార్మికులను ఆదుకోవాలని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 540 మంది అటెండర్లు పనిచేస్తున్నారని రోజుకు వీరు 10 గంటలు పనిచేస్తున్న వీళ్ళకి ఇచ్చేది కేవలం నెలకు రూ.5,200 మాత్రమే ఇస్తున్నారని చాలీ చాలని జీతంతో బతుకులు 14 సంవత్సరాలుగా వెళ్లదీస్తున్నారని ఉపాధి హామీ పనులకు వెళితే రోజుకు రూ.300 కూలీ చెల్లిస్తున్నారని వారి కంటే కూడా వీళ్లకు తక్కువ వేతనం ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.వెంటనే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలని విధులు నిర్వహిస్తూ మరణిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని లేఖలో జాజుల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద మల్లిఖార్జున యాదవ్,లింగుస్వామి పాల్గొన్నారు.

## గౌడ సంఘం పాలక వర్గం ఏకగ్రీవం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగుడెంలో గౌడ సంఘం పాలక వర్గంను ఏక్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా బండి రాములు,ఉప అధ్యక్షులుగా వంగ శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేందర్, డైరెక్టర్లు లగ్గాని మురళి, బండి రాజు, సూదగని సురేష్, చంద్రగిరి బాలయ్య, దూపటి లింగమయ్య, దూపటి మల్లేష్ నియమితులైనారు.

## నేడు చెట్ల కిందకి ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు


**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో నేడు (తేది:08/08/2024 గురువారం నాడు)చెట్ల కిందికి(వనవాసం) వెళ్ళుటకు ,మరియు తేది: 11.08.2024 ఆదివారం రోజున మన గ్రామ దేవతలు అయిన ముత్యాలమ్మ మారెమ్మ దేవతలకు బోనాలు సమర్పించుటకు గ్రామ పెద్దలు నిర్ణయించడం జరిగింది. కావునా గ్రామ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ ఆడపడుచులు, యువజన సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు కోరారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**-నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



ఆగస్టు10 శనివారం నాడు మేడ్చల్ జిల్లాలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలని గత ఆరు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా వివిధ కార్యక్రమాలు చేస్తూ, వస్తున్నామన్నారు ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులను అమలు చేసినట్లయితే ప్రభుత్వానికి ఉద్యమకాల ఫోరం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సురుపంగా గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లం వెంకన్న శ్రీనివాసచారి మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

**-వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలోనీ సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలనునిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అలాగే అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బత్తి నగేష్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూసుకూరి లింగస్వామి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్యామల సాయికుమార్ చిన్నపాక నరేందర్ బుగ్గ ఉదయ్ ఓర్సు మనోజ్ కుమార్ బత్తిని అరుణ్ గంగాపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో 3వ రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 3వ రోజు పచ్చదనం -స్వచ్ఛదనం కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా ఉండాలానీ అలాగే పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించుకోవాలని త్రాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు గ్రామంలో ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన కలిపించారు. నీటి నీల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాడం చేయడము చేసారు. గ్రామంలో పర్యటించి తమ ఇంటిచుట్టు పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలనీ కార్యదర్శి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగపూరి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారినీ సిహెచ్ మనీషా,ఉపాధి హామీ ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి,మహిళ సంఘం అధ్యక్షురాలు దాచ శ్రీలత, విబికే నోముల సరిత, ఆశాకార్యకర్త రాచమల్ల రజీత,తాజా మాజీ ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్ బట్టు గంగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి, గ్రామస్తులు గొడ్డటి ఎల్లయ్య,బొంత మల్లయ్య, బట్టు యాదయ్య,శ్యామల సోమమ్మ,కోన్న లక్ష్మమ్మ,కోల భాగ్యమ్మ, కోన్న పార్వతమ్మ తదితరులు పాలొన్నారు.

## మూడవ రోజు స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో

### -ఎమ్మెల్యే- బి ఎల్ ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం-పచ్చదనం, 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రోజు మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఈ ఐదు రోజుల వినూత్నమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున అధికారులు, గ్రామపంచాయతీ , సిబ్బంది, ప్రజలు అందరు సమన్వయం చేసుకొని బాధ్యతగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే ప్రస్తుతం వస్తున్న విష జ్వరాలని పూర్తిగా కట్టడి చేయాలి అంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ప్రేరేపించాలి అని అన్నారు. అనంతరం స్కూల్ పిల్లలతో కలసి మాట్లాడి మధ్యాహ్నం భోజన సదుపాయాలు గురించి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ అధికారులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ముల్కలకాలువ ఆరవ బ్లాకు సాగర్ కాల్వకు రిపేర్

### -పోలగాని వెంకటేష్ గౌడ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ముల్కల కాలువ 6 వా బ్లాకు సాగర్ కాల్వను రైతులు పొక్లిన్ తోటి కాలువ తీపించడం జరుగుతున్నది ఇట్టి కాలువను పరిశీలించి పూడిక తీపియడం జరుగుతున్నది మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రాగిరెడ్డి జగ్గారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాగిరెడ్డి మోహన్ రెడ్డి , కుర్ర ఎంకన్న యాదవ్, ఎన్ఎస్పి కాలువ వర్క్ ఇన్స్పెక్టర్ రవిరైతులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు





**-కమిటీ కన్వీనర్‌గా అలువాల సదాశివుడు**

**-మన హక్కులకై మనం సమిష్టిగా పోరాడుదాం**

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

వివిధ తెలుగు దినపత్రికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సమిష్టిగా నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసి దానికి అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా అలువాల సదాశివుడు, కో కన్వీనర్లుగా కొత్త రమేష్, బజ్జూరి ప్రభాకర్, కర్నెనస్వామి చిన్నబాబు, మైదం వెంకన్న, ఈద శ్రీనాథ్, బాదావత్ బాలాజీ, ఈర్ల సురేందర్, మేరుగు ఆశోక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్‌ల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై కులంకుశంగా చర్చించారు. అదే విదంగా తెలుగు దినపత్రికల జర్నలిస్టుల హక్కుల సాధనకై సమిష్టిగా పోరాడాలని విమర్శలు ప్రతి విమర్శలతో కాలయాపన చేయకుండా కలిసికట్టుగా ఉండాలని ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు కోసం అధికార పార్టీ నేతలను, ప్రభుత్వ పాలన యంత్రాంగాన్ని కలిసి పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో వి.రాంచందర్, బి.శ్రీనివాస్, ఎం.రాజేంద్రప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస్, కె.రమేష్, టి.నరేష్, ఆర్.ఉపేందర్, ఎండి.జాఫర్, పి.వేణు, కె.భరత్,, బి.కిరణ్, నరేష్, పి.నర్సయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న సురారపు నరేష్




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

ఎస్ ఎల్ పి సంస్థ మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో . బుధవారం రోజున హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణిల చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో జనతా టీవీ లో మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న సూరారపు నరేష్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేసిన సందర్భంగా మండల ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇచ్చినందుకు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్టు మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.జర్నలిస్ట్ అవార్డుతో బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోనీ 7వ వార్డు,గుండ్లపల్లి గ్రామ స్మశాన వాటిక ప్రహరీ గోడ, బోర్ వేయించుట, టాయిలెట్స్ నిర్మించుట, ఆర్చి గేటు నిర్ణించుటకు శంకుస్థాపన మరియు 8వార్డు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన మరియు 12 వ వార్డులో స్మశాన వాటికకు గోడ నిర్మించుట దింపుడు గల్లాలు నిర్మించుటకు శంకుస్థాపన, 4 వార్డు మరియు 11 వార్డులో గల అంగడిలో వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన, రెండో వార్డ్ మూడో వార్డు లోపల స్మశాన వాటికలో ప్రహరీ గోడ నిర్మాణం దింపుడు గల్లాలు నిర్మాణానికి శంకుస్థాపన చేయుట,ఎనిమిదో వార్డు అంగన్వాడి సెంటర్ కు శంకుస్థాపన చేయుట ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ లచే శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటమరాజు యాదవ్,1వార్డ్ కౌన్సిలర్ గౌలికర్ అరుణ రాజేష్,3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్,4 వార్డ్ కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్,5వార్డ్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, 6 వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజహరిష్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ తళ్లపల్లి నాగరాజు, 12వ వార్డు కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీధర్ గౌడ్,కోఆప్షన్ సభ్యులు పరబోయిన పెంటయ్య యాదవ్, సయ్యద్ బాబా,ఎస్ సీ గారు,ఈఈ ,డిఈ,ఎఈ, మండలాధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ కింద రెండు పంటలు పండించుకోవడానికి నీరు కొదువలేదు

### -మంత్రి పొంగులేటి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి, రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్ కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 2.75 లక్షల ఆయకట్టు, 37 మండలాల పరిధిలో ఉందన్నారు. తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ లో 1.25 లక్షల ఎకరాల ఆయకట్టు వుందని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్ లో నీటికి సమస్యలు వస్తే, సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు అన్నారు.రూ 80 కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం



చేపట్టినట్లు, ఆగస్టు 15 కల్లా పనులు పూర్తి చేసుకొని, నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్ లకు నీరు రాకపోతే, ప్రత్యామ్నాయంగా ఏన్కూరు లింక్ కెనాల్ తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వందలాది మైనర్ ఇరిగేషన్ వనరులు, లంకాసాగర్ లకు నీరు అందుతుందని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు అన్నారు. ఈనెల 15 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించు కోబోతున్నామన్నారు. దేవుళ్ళు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబోతున్నామని అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు, పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు, సన్న వడ్లకు రూ. 500 ల బోనస్ అందించనున్నట్లు అన్నారు. అనంతరం మంత్రి పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు. నీరు విడుదల అయ్యే సందర్భంలోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తిచేసుకొని, ఉత్పత్తికి సిద్ధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వర రావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న కొడారి వెంకటేష్




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

"అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్ ఎల్ పి సంస్థ అందించే "కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని" భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణిల చేతులమీదుగా "ఉత్తమ సామాజిక సేవా రత్న పురస్కారాన్ని" అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ సేవారత్న పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కబ్జాదారుల ఆగడాలకు(జర్నలిస్టు)రైతు బలి

**-పెట్రేగి పోతున్న భూకబ్జాదారులు.. పట్టించుకోని పోలీసులు**
**-ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు**
**-సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం, ఆగస్టు 7:**
భూ కబ్జాదారుల ఆగడాలకు ఖమ్మం జిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో భూ కబ్జాదారుల ఆగడాలకు బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరువకముందే..రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాలో భూ కబ్జాదారుల దాటికి సన్న చిన్న కారు రైతు ఏలేటి వెంకటరెడ్డి (46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంటున్న రైతులు ఆత్మహత్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి.రైతు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి ,భూపాల్ రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు. వీరి వాటాకు వచ్చిన భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్ రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్న కు ఎకరం భూమిని విక్రయించాడు.డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గుట్టు సప్పుడుగా ప్రాంసరీ నోట్, అగ్రిమెంట్ పత్రాల పై సంతకాలు తీసుకొని గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్ రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ క్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్ రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమి ని దాదాపు ఆర ఎకరం మేరా సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు.దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాడు.పలు దఫాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు.వీరన్న పై పోలీసులు పలు సెక్షన్ల కింద గతంలో కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చెయ్ సాధించారు.ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది.సుడో మావోయిస్టుగా పేరు ఉన్న జాటోత్ వీరన్న తరచూ ఏదో ఒక వివాదంలో తలదురుస్తూ దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడే వీరన్న ను ఎదుర్కొనే శక్తి వెంకటరెడ్డికి లేకుండా పోయింది.ఈనెల నాలుగో తేదీన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నుతూ పొలం వేసేందుకు వీరన్న సిద్ధమయ్యాడు.ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్న తో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి ఎంత వేడుకున్నా కూడా వారు వినలేదు.పోలీసులకు ఫిర్యాదులు అనేకమార్లు చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు తన పొలం కండ్ల ఎదుటే కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊరుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫ్ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు.ఈనెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని శ్రీ రక్ష ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకట్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్న తో పాటు మరో ఆరుగురుపై 306 రెడ్ విత్, 447,427 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు. ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న కూడా ఇటుపోలీసులు అటు మంత్రులు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోలేకపోవడం తీవ్ర చర్చంగా మారింది.నిన్న పొద్దుటూరులో లేదు ఖమ్మం రూరల్ లో చోటు చేసుకున్న రైతుల ఆత్మహత్యల ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి.ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో ఇటుప్రజలు అటు అన్నదాతలు ఉన్నారు. పోలీసుల నిర్లక్ష్యానికి, భూ కబ్జాదారుల ఆగడాలకు మరిన్ని ప్రాణాలు పోతాయేమోనని జనం భయంతో వణికిపోతున్నారు. భూ కబ్జాదారులను ఉక్కు పాదంతో అణచిన్నప్పుడే కొంతైనా ప్రయోజనం చేకూరుతుంది.

## ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ లో మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డుఇందిరమ్మ కాలనీ లో గౌరవ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో బుధవారం మాదిగ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా కొట్టా ఆంజనేయులు,ఉపాధ్యక్షులు ,ఆలంపల్లి పిచ్చయ్య,ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్,సంయుక్త కార్యదర్శి :కొమ్ము కోటేశ్వరరావు,ప్రచారకార్యదర్శులు,మాతంగి నవీన్,బొంగరాల నాగయ్య ,

**గౌరవ సలహాదారులు:**
కొండేటి నాగయ్య,నాగేల్లి సైదులు,చిత్రం జానయ్య,కోశాధికారి,పాముల నాగయ్య,మహిళా కమిటీ అధ్యక్షురాలు ఆకారపు శ్రీదేవి,ప్రధానకార్యదర్శి: పోలేపల్లి నాగమణి,కార్యవర్గ సభ్యులను యూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కొట్ట ఆంజనేయులు మాట్లాడుతూ నామీద నమ్మకంతో గౌరవ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ నా ఎన్నికకు సహకరించిన కాలనీ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా సంఘ సమస్యలపై సంఘ అభివృద్ధి కొరకై పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఆరు నెలల పిల్లల వరకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరం

**-బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం రోజు తల్లి పాలు వారోత్సవాలులో భాగంగా అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి ఆరు నెలల వచ్చే వరకు తల్లిపాలను తప్పనిసరిగా పట్టించాలని బిఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వాణి, జానకి, ఆయాలు ఉన్నారు.

## కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెల్ల రామారావు ఘనంగా సత్కరించారు



**తరంగాలు/కాజీపేట: ప్రతినిది:**
బుధవారం మధ్యాహ్నం నారాయణ స్కూల్ డిజిల్ కాలనీ కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెల్ల రామారావు ఘనంగా సత్కరించారు ప్రతి సంవత్సరం స్కూల్ క్యాబినెట్ మీటింగ్ జరుపుకుంటున్న నారాయణ విద్యా సంస్థ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రావిళ్ళ రామారావు నారాయణ స్కూల్ పిల్లల పట్ల చూపిస్తున్న శ్రద్ధను కొనియాడారు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని వారిని చదువులు క్రీడల్లోనే కాకుండా మంచి నాయకులుగా ఎదగాలని ఒక్కొక్కరిని తీర్చిదిద్దారని స్కూల్ పిల్లలు చదువులు ఆటలు పాటలే కాకుండా ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను గౌరవించాలని గురువుల పట్ల విధేయత గా ఉండాలని దురలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో రాణించాలని ఈ సందర్భంగా పిల్లలకు హితబోధ చేశారు ట్రాఫిక్ రూల్స్ పట్ల పిల్లల తల్లిదండ్రులకు పిల్లలు జాగ్రత్తలు చెప్పాలని ఉత్తమ విద్యార్థులు రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస చారి సాయి కృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం నగరంలోని అల్లీపురం రోడ్, చావా రామయ్య నగర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్లు, డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్లు, బియ్యం, పప్పు, వంట సరుకులు, కూరగాయల స్టోర్ లను పరిశీలించారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, కోడిగుడ్డు పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ పండ్లు ఇస్తున్నది లేనిది అడిగారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఉంటాయి కనుక విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. పాఠశాల పరిసరాలల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూడాలని, లోపల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. తరగతి గదిలో గాలి, వెలుతురు బాగా ఉండాలని, గదులలో అవసరాన్ని బట్టి, అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.

## తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ, మైసమ్మ,పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్,అశోక్,శ్రీను, సదానందం, జనార్దన్,కొమురయ్య, శ్రీధర్,బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్,కేశోజు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి వివేకానంద నగర్ లో దనీన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించిన

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి తరంగాలు**
వివేకానంద నగర్ కాలనిలో అస్మతుల్లా ఖాన్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ధనీన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించారు,ముందుగా హెూటల్



యాజమాన్యం వారు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి సన్మానించారు, కస్టమర్లను తృప్తిపరిచేలా స్వచ్ఛత మరియు నాణ్యతను పాటిస్తూ రుచికరమైనటువంటి ఆహారాన్ని అందించవలసిందిగా హెూటల్ యజమాని అస్మతుల్లా ఖాన్ కి తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలం పడమట లోకవరం మత్స్యకారులు కలెక్టరేట్లో ఆందోళన.

**-మత్స్య మత్స్యశాఖ అధికారిని కలిసిన సొసైటీ నాయకులు.**





**తరంగాలు/కల్లూరు/**

కల్లూరు మండలం పడమట లోకవరం లో మత్స్యకారులు మరియు ఇతర సభ్యుల మధ్య చిచ్చు మత్స్యకారుల సొసైటీలో ముదిరాజు సంఘానికి చెందినవారు మాకు సభ్యత్వం ఉన్నదంటే మాకు సభ్యత్వం ఉన్నది మా వారికే ఉండాలి మేమే అసలైన వాళ్లమని తెలియజేస్తూ దొడ్డిదారిన అక్రమంగా మా పడమట లోకవరం చెరువులో మిగతా కులాల వారికి సభ్యత్వం కల్పించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా చేపల చెరువులో ముదిరాజులమైన మాకు సభ్యత్వాన్ని కల్పించాలి, అదేవిధంగా సొసైటీలో హక్కులను కూడా మాకు ఉండే విధంగా కల్పించాలి, ఏదైతే అక్రమంగా 33 మందిని మా సొసైటీలో చేర్చారు దానిని రద్దు చేసి చేపలపై ఆధారపడి బతుకుతున్న మా ముదిరాజులను , మా ముదిరాజ్ కుటుంబాల కు మాకు సభ్యత్వాలు కల్పించి, మాకు న్యాయం చేయాలని అధికారులను ఆశ్రయిస్తున్నాం, కాబట్టి ఇకనైనా అధికారులు మేల్కొని పడమట లోకవరం లో ఉన్న చెరువులో ఇతరులకు సభ్యత్వకుండా మాకు సభ్యత్వాన్ని కల్పించి, పూర్తి హక్కును కూడా మాకు కల్పించాలి మా సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు సొసైటీ సభ్యులు అందరూ ఈరోజు కలెక్టరేట్లో వారి యొక్క వేదనని అధికారికి వినతి పత్రం ఇచ్చి వారి యొక్క బాధలను తెలియజేసినారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని మా సంఘంలో మా సొసైటీలో ఇతర వర్గాలతో ఇబ్బందులు పెట్టకుండా మా యొక్క ముదిరాజ్ సంఘానికి న్యాయం చేయాలని సంఘ ఆ నాయకులు మరియు సభ్యులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పడమట లోకవరం సొసైటీ అధ్యక్షులు కోలా కృష్ణయ్య నూకపోతుల కోటేశ్వరరావు కార్యదర్శి, కాశీపోయిన పుల్లయ్య, తెలకపల్లి భీముడు, పర్వత రవి, శీలం రాంబాబు, కోళ్ల నరసింహారావు, తెల్ల సీతయ్య, బొడ్డు రాములు, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం పై జిల్లా కలెక్టర్ అధికారుల తో టెలికాన్ఫరెన్స్.



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు జిల్లా అధికారులందరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారని, మిగతా రెండు రోజులు కూడా పూర్తి శ్రద్ధతో, కార్యక్రమాల్లో పాల్గొనాలని, రేపు గురువారం నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో, అన్ని గ్రామాలలో ఫీవర్ సర్వే జరగాలని అంగన్వాడి ఆశ ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పిడుతుల వివరాలు సేకరించాలని, ప్రజలను కాచి చల్లార్చిన నీరు తాగాల్సిందిగా తెలపాలని ఎవరికైనా జ్వరం వచ్చి ఉంటే మందులు ఇచ్చి, అవసరమైతే ఆసుపత్రికి వెంటనే తీసుకువెళ్లాలని, డెంగ్యూ మలేరియా అనుమాన కేసులకు వెంటనే రక్త పరీక్షలు చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా వనమహోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, హెల్త్ సెంటర్లో, అంగన్వాడి సెంటర్లలో విధిగా ఔషధ మొక్కలైన తులసి,ఇన్సులిన్, రణపాల నేల ఉసిరి,తిప్పతీగ మొక్కలు, మరియు మునగ,కరేపాకు వెలగ,ఉసిరి,, చింత, పనస 100% నాటాలని, జిల్లా కలెక్టర్ పర్యటనలో ఎక్కడైనా ఖాళీ స్థలం ఉండి ఈ మొక్కలు నాటక పోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ సిబ్బంది, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, గ్రామాలలో గల వార్డుల వారీగా డాగ్ సర్వే నిర్వహించి, కుక్కల సంతతి నిలుపుదలకు చర్యలు చేపట్టడానికి నివేదిక సమర్పించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతా రోడ్ల పక్కన నీరు నిల్వ ఉండే స్థలాన్ని గుర్తించి ఆ నీటిని ఇంకుడు గుంతల ద్వారా నివారించాలని సూచించారు. ఇంకుడు గుంతలు కావలసిన ప్రతిపాదనలు వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని మెయిన్ రోడ్లలో గోతులు పడ్డచోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసే కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 09-08-24 శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, శుభ్ర పరచాలని వర్షాకాలం వల్ల దోమల వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులందరూ చిత్తశుద్ధితో తమ తమ కార్యాలయల పరిసరాలు శుభ్ర పరుచుకోవాలని ఆదేశించారు.

## డ్రైనేజీల్లో నీరు నిలవకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీలదే

**- డిఎల్పిఓ సుధీర్ కుమార్**



**పినపాక/తరంగాలు**

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా అన్ని గ్రామపంచాయతీలో నిర్వహించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ పంచాయతీ అధికారులు ఆదేశించారు. బుధవారం పినపాక మండలంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి సీతంపేట, భూపాలపట్నం, ఏడూళ్ల బయ్యారం, ఉప్పాక, సీతారాంపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాలను పరిశీలించారు. డ్రైనేజీలలో నీరు నిలవకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉందన్నారు. పినపాక ప్రధాన రహదారి పక్కన ప్రవహిస్తున్న అలుగులో చెత్త చేరి నీరు ఆగడంతో వెంటనే జెసిబి సహాయంతో ఆ చెత్తను తొలగించి వరద నీరు పోయేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం వద్ద పెద్దవాగు ప్రవాహాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. సీతంపేట గ్రామపంచాయతీలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలపడంతో వెంటనే రోడ్డు ఇరువైపులా 5 అడుగుల మేర కచ్చా డ్రైన్ తీయాలని స్థానిక ఎంపీఓ వెంకటేశ్వర రావును ఆదేశించారు. డీపీఓ ఆదేశాల మేరకు ఎంపీ ఓ తక్షణమే జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా కచ్చ డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు జైపాల్ రెడ్డి, జ్యోతి, చంద్రకుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## బంగారం దొంగతనం నెపంతో దళిత మహిళ పై పోలీసుల థర్డ్ డిగ్రీ

**-విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి.**

**-సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరింపచాలి**

**-కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ డిమాండ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ ఈ సి సెంటర్ లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలపారు. అనంతరం కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు సాంబయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ... షాద్ నగర్ కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి పిలిపించి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టాడం సిగ్గుచేటు అని అన్నారు. షాద్ నగర్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడు మైనర్ బాలుడు తొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్ ను సైతం కర్రలతో కొట్టాడం చాలా బాధాకరం ఒకే కుటుంబంలో భర్త భార్య కుమారుడు ముగ్గురిని వదలకుండా చితక బాధారని బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక స్త్రీగా తాను చెప్పలేని చోట కొట్టారు దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాధారని చెప్పారు. నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్ ను చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్దాక్షిణ్యంగా ఓ దళిత మహిళను మగ పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు. నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లి కొడుకులను దారుణంగా కొట్టారు కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్ఛపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు. పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు తమ ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరో నలుగురు పోలీసు సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్ ,అఖిల, అనే మొత్తం ఐదు మంది పోలీసులు సునీత భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొంది పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన రాత్రి తనను బట్టలు విప్పించి కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ చీర విప్పించి చెడ్డి తొడిగించి మరి కన్న కొడుకు జగదీష్ ముందే చితకబాదారు. దొంగతనం ఒప్పుకోకపోవడంతో ఆమె కొడుకు అయిన జగదీశ్వర్ ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్ తో కొట్టినట్టు బాధితులు పేర్కొన్నారు. కొడుతున్న దెబ్బలకు తాళలేక పోయానని బాధిత మహిళ పేర్కొన్నట్లు చెప్పారు. దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ రామ్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియో అందించాలని డిమాండ్ చేశారు ఈకర్యక్రమంలో కే వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడ పాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు గబ్బేట రాంకుమార్,వేల్పుల రవి,రేణుకుట్ల చేందర్, నకరకంటి సుఖర్ణ,జోగు అనిత,సురేష్,కోమల తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల అవగహన సదస్సు లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**





నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హైదరాబాద్ బృందం సభ్యులు గిరిజన గ్రామాలలో రక్తహీనత తక్కువ ఉన్న గర్భిణీ మహిళలు మరియు చిన్నారుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు లక్ష్మీదేవి పల్లి మండలం లోని గట్టు మల్ల గ్రామంలో తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో అలాగే చిన్నారులకు రక్తహీనత తక్కువ ఉన్నవారికి అందించవలసిన న్యూట్రిషన్ ఫుడ్ గురించి ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన 8 మండలాలలో ఎన్ ఐ ఎన్, హెచ్ ఓ డి డాక్టర్ సైవల్య పెర్నండేజ్, శ్రీదేవి న్యూట్రిషన్ కోఆర్డినేటర్ సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలుపుతూ మహిళను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డకు అమృతం లాంటిదని,తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని అన్నారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని ఆయన అన్నారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణి స్త్రీ లకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. గర్భిణీలకు, చిన్నారులకు అందించవలసిన ఆహారంతో పాటు చిన్నారులకు వచ్చే సికిల్ సెల్ అనేమియా వ్యాధి గురించి కూడా గిరిజనులకు అవగాహన కల్పించాలని బృందం సభ్యులకు తెలిపారు. అనంతరం సేంద్రీయ ఎరువులతో ఇంటి ఆవరణలో వివిధ రకాల పండ్ల తోటలు మరియు ఆకుకూరలు పండిస్తున్న ఇంటి యజమానులకు అభినందించి, ఇవేకాక పంట పొలాలలో చేపలు చెరువు లాంటి నిర్మాణాలు తక్కువ పెట్టుబడి తో ఏర్పాటు చేసుకొని అధిక లాభాలు పొందాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ ఎన్జీవో బృందం సభ్యులు డాక్టర్ కపిల్ శర్మ, డాక్టర్ అర్చన, అదిరా, సౌదీ గంగ మరియు నేహన తదితరులు పాల్గొన్నారు.

# మట్టెవాడ పోలీసులు నిర్వహించిన ఆవర్నెస్ ప్రోగ్రాం





**తరంగాలు, /వరంగల్ /క్రైమ్:**
ఈ రోజు జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్.ఆదేశాల మేరకు రాత్రి 7:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు లిమట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనారిటీ కాలనీలో కొత్త చట్టాలపై అవగాహన చదువు,రోడ్డు ప్రమాదాలు, డయల్100, ఈవ్ టీజింగ్, షిటీమ్స్, బాల్య వివాహాలు, సిసి కెమేరాలు,మరియు గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో,ముసలి తల్లి తండ్రులను మంచిగచూసుకోవాలని, తదితర అంశాలపై పాటల ద్వార, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్పినాము ఈ కార్యక్రమానికి లిమట్టెవాడ సిఐ టీ గోపి. ఎస్ఐ .ఎ ఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ శ్రీమతి నాగమణి సభ్యులు,హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు పోలీస్ కానిస్టేబుల్ రత్నయ్య,హెూమ్ గాడ్స్ శ్రీనివాస్ నారాయణ, విక్రమ్రాజ్ మరియు కాలనీ ప్రజలు మొత్తం 200 మంది,పాల్గొన్నారు.




# స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమంలో డీసీ కృష్ణయ్య కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి, చెరువు లో దోమల లార్వా నిర్మూలన కై ఎం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ ను వేసి, దోమల నివారణ అవగహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని, మొదటి రోజు వ్యర్థాల తొలగింపు రెండవ రోజు దోమల నివారణ, మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాల్గవ రోజు నాలల క్లినింగ్, ఐదవ రోజు వన మహెూత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు, నాలల క్లినింగ్, వన మహెూత్సవం వంటి కార్యక్రమాలు చెప్పటి కాలనీ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిదిద్దుతాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువుల చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి మళ్లింపు (యూజీడీ ) పైప్ లైన్ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువులను సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు,కాలనీ లు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని, అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని , అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలర్ లో వారంలో ఒకసారి పూర్తిగా నీళు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు దోమల నివారణకు సాధ్యమవుతుంది అని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి–వాటిని కాపాడాలిఅని, ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ ఈ శ్రావణి, ఏ ఎం ఓ హెచ్ మమత , ఇరిగేషన్ ఎ ఈ విశ్వం, ఎంటమాలజి సూపర్ వైజర్ నర్సింహ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాభిశీల బొండ్రాయి ప్రాతిష్టాపన మహెూత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి తరంగాలు**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ గ్రామంలో జరిగిన శ్రీ నాభిశీల బొండ్రాయి ప్రాతిష్టాపన మహెూత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి వస్తుందన్నారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని , ఎలాంటి అభశుభాలు జరుగకుండా ఉండలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయి ని ప్రతిష్టించే వాళ్లు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అమ్మ వారి ఆశీర్వదాం ఎల్లప్పుడు ప్రజలపై ఉండలని అమ్మ వారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన రాజు యాదవ్, ప్రసాద్, పద్మారావు, మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్, చింతల రాజు,మేడ్చుల్ రాము, మేడ్చల్ మల్లేష్, సైదేశ్వర్ రావు, శశాంక్, మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి మృతికి టియుడబ్ల్యూజె(ఐజేయు) సంతాపం

**–మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి**
**–టియుడబ్ల్యూజె (ఐజెయు) డిమాండ్**

**తరంగాలు, ఖమ్మం :**
ఖమ్మం నగరంలో వాయిస్ ఆఫ్ వర్డ్స్ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న ఏలేటి వెంకటరెడ్డి (46) మృతిపట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) తీవ్ర సంతాపాన్ని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు టియుడబ్ల్యూజె (ఐజెయు) బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా కొనసాగుతున్న వెంకటరెడ్డి స్వగ్రామం జాన్ పహాడ్ తండాలో కొందరు తన భూమిని ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి బుధవారం మృతి చెందారు. ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె(ఐజెయు) డిమాండ్ చేసింది. ఒకే కుటుంబానికి సంబంధించి ఎకరం భూ వివాదంలో ఇద్దరి ప్రాణాలు బలిగొన్న వ్యక్తిపై పోలీసులు ఉదాసీన వైఖరి అవలంభించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంకటరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. టియుడబ్ల్యూజె (ఐజేయు) వెంకటరెడ్డి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. వెంకటరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్రనాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర అధ్యక్షులు మైసా పాపారావు, తదితరులు ఉన్నారు.

# సిటీ బస్సును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి తరంగాలు,**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి గోపాల్పేట్ మండల కేంద్రం వరకు ఏర్పాటుచేసిన బస్సు సౌకర్యమును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ప్రధాన కళాశాలలు మరియు పాఠశాలలు ఈ మార్గంలో ఉన్నందున రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని సిటీ బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నేటి నుండి విద్యార్థుల, ప్రజల ఇబ్బందులు తీరనున్నాయని అన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్సులో మెరిసిన మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు



**వనపర్తి తరంగాలు,**
జావిలిన్ డే సందర్భంగా హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి క్రీడలలో మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థిని సంతోష బాలికల 100 మీటర్ల రన్నింగ్ పోటీలలో వెండి పథకాన్ని సాధించింది. క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. సైదయ్య ప్రశంసించారు. సంతోష పథకం సాధించడం పట్ల కాలేజీ విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి సన్మానం



**మునగల తరంగాలు,**
మునగాల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం లో గత కొద్ది కాలంగా సీనియర్ అసిస్టెంట్ సంజీవరావు, జూనియర్ అసిస్టెంట్ శంకర్ నాయక్ ,ఎంఆర్ఐ రాధా ,సర్వేయర్ సరిత ఈ నలుగురు అధికారులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు పనిచేసే బదిలీపై వెళ్లడం తోవారిని తాసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి వి ఆంజనేయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిజినెస్

# వేలాది మంది ఉద్యోగులపై 'డెల్' వేటు..

## మాంద్యం భయాలు కాదు ఇదీ రీజన్..




ప్రపంచం ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా ఆర్థిక మాంద్యం భయాలు పలు దేశాలు మరియు కంపెనీలను వణికిస్తూనే ఉంది. దీనికి చక్కటి ఉదాహరణే నిన్నగాక మొన్న మార్కెట్ల భారీ పతనం. ఈ పరిస్థితుల్లో దిగ్గజ కంపెనీలు కూడా తమ మార్జిన్లను కాపాడుకునేందుకు ఉద్యోగులపై వేటు వేయక తప్పడం లేదు. అయితే కొన్ని సంస్థలు మాత్రం మనుగడ కోసం కాకుండా AI వంటి ఇతర టెక్నాలజీల్లో పెట్టుబడులు పెట్టడం కోసం సిబ్బందిని బాధితులుగా మారుస్తున్నాయి. కంప్యూటర్ మ్యాన్యుఫ్యాక్చర్ దిగ్గజం డెల్ తన సేల్స్ విభాగంలో తాజాగా లేఆఫ్స్ ప్రకటించింది. ఈ విధంగా సేవ్ చేసిన నిధులను ఆధునీకరణ సహా కృత్రిమ మేధస్సుపై ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రముఖ మీడియా సంస్థ నివేదించింది. AI విషయంలో భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగుల తొలగింపునకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. సేల్స్ టీమ్‌లను ఏకీకృతం చేయడంతో పాటు కొత్త AI ఫోకస్డ్ యూనిట్‌ను రూపొందించాలని కంపెనీ భావిస్తున్నట్లు ఆగస్టు 6న తన అంతర్గత మెమోలో ఉద్యోగులకు తెలియజేసింది. అనంతరం ఈ మేరకు చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. లేఫ్స్ వల్ల ప్రభావితం కాబడిన ఉద్యోగుల సంఖ్య అధికారికంగా నిర్ధారించబడలేదు. కానీ కొన్ని నివేదికల ప్రకారం సుమారు 12 వేల 500 మంది బాధితులుగా మారినట్లు సమాచారం. అంటే డెల్ శ్రామికశక్తిలో 10 శాతం మంది దీని వల్ల బాధించబడతారని అంచనా. తొలగింపులు ప్రధానంగా మేనేజర్ మరియు సీనియర్ మేనేజర్‌లపై ప్రభావం చూపగా.. వారిలో కొంతమంది కంపెనీలో 2 దశాబ్దాలకుపైగా అనుభవం ఉన్నవారు కావడం గమనార్హం. ఫిబ్రవరి 2023 నుంచి దాదాపు లక్షా 30 వేల మంది వరకు ఉద్యోగులను డెల్ తొలగించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు సిబ్బంది తమ ఉద్యోగాలపై అభద్రతా భావంతో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. దీనితో పాటు వృద్ధి అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని చెప్పినట్లు మీడియా నివేదికలు తెలిపాయి. ఎందుకంటే దాదాపు ప్రతి 6 నెలలకు ఒకసారి తాము లేఆఫ్స్ చూస్తున్నట్లు ఓ ఉద్యోగి చెప్పుకొచ్చారు.

# తగ్గిన బంగారం ధర

**-రూ.1,100 దిగిన తులం రేటు**
**-కిలో వెండి ధర కూడా రూ.2,200 చౌక**




బంగారం ధరలు భారీగా తగ్గాయి. మంగళవారం ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.1,100 దిగి రూ.71,700 వద్ద నిలిచింది. నగల వర్తకులు, రిటైల్ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ అంతంతమాత్రంగా ఉండటం వల్లే రేట్లు తగ్గినట్టు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక ఆభరణాల పుత్తడి రేట్లూ దిగువముఖం పట్టాయి. 22 క్యారెట్ తులం విలువ రూ.71,350గా నమోదైంది. క్రితంతో చూస్తే రూ.1,100 దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.72,450గా ఉన్నది. ఇదిలావుంటే హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ. 71,500గా ఉన్నాయి.

### దిగొస్తున్న వెండి ధరలు

బంగారం ధరలకుతోడు వెండి రేట్లూ తగ్గుతున్నాయి. మంగళవారం కిలో ధర రూ.2,200 దిగింది. రూ.82,000గా ఉన్నది. అయితే గత నాలుగు రోజుల్లో రేట్లు రూ.4,200 తగ్గినట్టు అఖిల భారత సరఫ సంఘం చెప్తున్నది. రిటైల్ కస్టమర్లతోపాటు ఇండస్ట్రీ వర్గాల నుంచి వెండికి ఆదరణ తగ్గిందని ట్రేడర్లు అంటున్నారు. అందుకే ధరలు క్రమేణా దిగివస్తున్నాయని పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లోనూ రేట్లు పడిపోయాయి. ఈ ఒక్కరోజే ఔన్సు గోల్డ్ ధర ఏకంగా 20 డాలర్లు తగ్గడం గమనార్హం. దీంతో 2,409 డాలర్లుగా ఉన్నది. వెండి ధర 26.94 డాలర్లుగా ఉన్నది. ఫ్యూచర్ మార్కెట్‌లో నెలకొన్న ఒడిదొడుకులతోనే ధరలు తగ్గుతున్నాయని ట్రేడింగ్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు.. భారతీయ మార్కెట్‌పైనా ప్రభావం చూపుతున్నాయి.

### డైలమాలో ఇన్వెస్టర్లు

స్టాక్ మార్కెట్లు గత మూడు రోజులుగా నష్టాలకే పరిమితమవుతున్నాయి. ప్రతికూల పరిణామాలు ఇందుకు కారణంగా నిలుస్తుండగా.. మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నారు.

# స్థిరాస్తి యజమానులకు ఊరట

**-ఎల్‌టీసీజీ పన్నుపై కొత్త, పాత విధానాల్లో ఆప్షన్**
**-బడ్జెట్ ముందు ఇల్లు కొంటేనే..**




పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఈ ఏడాది జూలై 23 కంటే ముందు ఇండ్లను కొనుగోలు చేసినవారు.. వాటిని అమ్ముకున్నప్పుడు చెల్లించే దీర్ఘకాల మూలధన లాభాల (లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ లేదా ఎల్‌టీసీజీ) పన్నుకు సంబంధించి ఉన్న కొత్త, పాత విధానాల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ మేరకు మంగళవారం లోక్‌సభలో సభ్యులకు అందించిన ఆర్థిక బిల్లు-2024లో సవరణలు చేసింది. దీంతో వ్యక్తులు లేదా హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) ఇండెక్సేషన్ బెనిఫిట్‌తో 20 శాతం పన్ను లేదా అది లేకుండా 12.5 శాతం పన్ను ఏది లాభమైతే అది ఎంచుకునే వీలుంటుంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను గత నెల 23న లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రాపర్టీస్‌పై ఎల్‌టీసీజీ పన్నును 20 నుంచి 12.5 శాతానికి తగ్గించి దానికున్న ఇండెక్సేషన్ బెనిఫిట్‌ను తొలగిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2001 ఏప్రిల్ 1 తర్వాత కొన్న ఇండ్లకు ఇండెక్సేషన్ ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. దీంతో అటు స్థిరాస్తి క్రయవిక్రయదారుల నుంచి ఇటు నిర్మాణ రంగ వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిపై పునరాలోచనలోపడ్డ మోదీ సర్కారు వెనక్కి తగ్గుతూ తాజా సవరణల్ని తీసుకొచ్చింది. బడ్జెట్‌లో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో పన్ను చెల్లింపుదారులపై అదనపు భారం పడుతుందని, ఇండెక్సేషన్ బెనిఫిట్‌ను ఉంచాల్సిందేనని ట్యాక్స్ ఎక్స్‌పర్ట్స్ కూడా చెప్తున్నారు. అయితే జూలై 23 కంటే ముందు ఇండ్లు కొన్నవారికే ఇండెక్సేషన్ బెనిఫిట్‌ను అందించడం సరికాదని, మొత్తం బడ్జెట్ నిర్ణయాన్నే ఉపసంహరించుకోవాలన్న డిమాండ్లూ వ్యక్తమవుతున్నాయి.

# వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

**-భారత రెజ్లర్ కు చేజారిన పతకం**
**-అనర్హతపై ఫొగాట్ కు బాసటగా నిలిచిన ప్రధాని**




పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురయ్యారు. మహిళల ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్, అధిక బరువు కారణంగా ఫైనల్ పోటీకి అనర్హురాలిగా ప్రకటించారని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వెల్లడించింది. వినేశ్, మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో పోటీపడుతున్నారు. ఈ వెయిట్ కేటగిరీలో ఉండాల్సిన బరువు కన్నా వినేశ్ 100 గ్రాములు అధిక బరువు ఉన్నట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. మంగళవారం రాత్రి జరిగిన సెమీస్‌లో గెలిచిన వినేశ్ ఫైనల్స్‌కు చేరారు. వినేశ్ అనర్హతకు గురవ్వడంతో ఈ ఈవెంట్‌లో స్వర్ణం లేదా రజతం సాధించాలన్న భారత ఆశలకు గండిపడింది. రెజ్లింగ్ 50 కేజీ విభాగంలో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురవ్వడం విచారంగా ఉందని భారత ఒలింపిక్ సంఘం ట్వీట్ చేసింది. రాత్రంతా టీమ్ మొత్తం కృషి చేసినప్పటికీ, ఆమె ఉదయానికి 50 కేజీల కంటే కొన్ని గ్రాములు ఎక్కువ బరువు తూగారని పేర్కొంది. ప్రస్తుతానికి ఏమీ చెప్పలేమని, వినేశ్ ప్రైవసీని అందరూ గౌరవించాలని విజ్ఞప్తి చేసింది. రెజ్లర్ బజరంగ్ పునియా బుధవారం ఉదయం బీబీసీ ప్రతినిధి అభినవ్ గోయల్‌తో మాట్లాడుతూ, వినేశ్ ఫొగాట్ బరువు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ ప్లేయర్ కూడా ముందుగా సంబరాలు చేసుకోరు. ముందుగా బరువు తగ్గించుకోవాలి. 50 కేజీల లోపు బరువు తగ్గడం చాలా కష్టం. అబ్బాయిలు త్వరగా బరువు తగ్గుతారు. అబ్బాయిలకు ఎక్కువగా చెమటలు పడతాయి. బరువు తగ్గడం అమ్మాయిలకు చాలా కష్టం. బరువును 50 కేజీల కంటే తక్కువకు తీసుకురావడానికి వారు చాలా కష్టపడాలి" అని పునియా అన్నారు. "గత ఆరు నెలలుగా నిరంతరం ఆమె బరువు తగ్గడానికి కష్టపడుతున్నారు. నీళ్లు, ఒకట్రెండు రోటీలు మాత్రమే తింటున్నారు. బరువు తగ్గడం చాలా కష్టం" అని పునియా చెప్పారు.వినేశ్ ఫొగాట్ అక్కడివరకు చేరడమే మాకు పతకంతో సమానం అని బజ్‌రంగ్ పునియా అన్నారు. వినేశ్ అనర్హతపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "వినేశ్, మీరు చాంపియన్‌లకే చాంపియన్" అంటూ ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొన్నారు. "మీరు భారత్‌కు గర్వకారణం. దేశంలోని ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి. ఈరోజు ఎదురైన ఎదురుదెబ్బ ఎంతో బాధాకరం. ఇప్పుడు నేను అనుభవిస్తున్న బాధను మాటల్లో చెప్పలేకపోతున్నా. అదే సమయంలో మీరు సవాళ్లకు ఎదురొడ్డి నిలుస్తారని నాకు బాగా తెలుసు. మీ స్వభావమే అది. మీరు మళ్లీ పుంజుకుంటారని నా విశ్వాసం. మేమంతా నీ వెంటే ఉన్నాం" అని పేర్కొన్నారు. వినేశ్ అనర్హతపై భారత ఒలింపిక్ సంఘం (ఐఓసీ) అధ్యక్షురాలు పీటీ ఉషతో మాట్లాడిన ప్రధాని మోదీ, ఆమె నుంచి ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకున్నారని వార్తాసంస్థ ఏఎన్ఐ తెలిపింది.

# నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే అభిమానికి 1,00,089 బహుమతిగా ఇస్తా

**-రిషబ్ పంత్ సంచలన ప్రకటన**




భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా మంగళవారం పారిస్ ఒలింపిక్స్‌లో తన ఈవెంట్‌ను ఘనంగా ప్రారంభించాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా 89.34 మీటర్లు జావెలిన్ విసిరి ఫైనల్‌కు చేరాడు. ఈ సీజన్‌లో అతని అత్యుత్తమ త్రో ఇదే. దీనిపై భారత క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఓ పెద్ద ప్రకటన చేశాడు. భారత జట్టు స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ సంచలన ప్రకటన చేశాడు. ఫైనల్‌లో నీరజ్ చోప్రా భారత్‌కు బంగారు పతకాన్ని గెలిస్తే.. ఓ లక్కీ అభిమానికి 1,00,089 రూపాయల మొత్తాన్ని బహుమతిగా ఇస్తానని ప్రకటించాడు. అలాగే 10 విమానం టికెట్లు ఇస్తానని ట్వీట్‌లో రాశాడు. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన నీరజ్.. నాతో ఎప్పటికీ ఈ చొరవ ఉంటుంది. రాబోయే తరానికి స్ఫూర్తి లభిస్తుంది.. నాకు ఇంతకంటే పెద్ద గోల్ ఏమీ లేదని భావిస్తున్నాను. నీరజ్ చేయగలిగితే.. మనం కూడా చేయగలం అని నమ్ముతారు. ఎందుకంటే నేను కూడా ఓ సాధారణ కుటుంబం నుండి వచ్చాను. నేను పారిస్‌కు వచ్చిన పని పూర్తిచేస్తానని వ్యాఖ్యానించాడు.

స్పోర్ట్స్

# కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్‌ను పక్కన పెట్టాం: రోహిత్ శర్మ




మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరుగుతున్న చివరి వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. పిచ్ గత రెండు వన్డేల మాదిరే ఉండనుంది. జట్టులో ఒక మార్పు చేశాం. అకిలా ధనుంజయ స్థానంలో తీక్షణ వచ్చాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు మా కుర్రాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ప్రస్తుతం మేం మెరుగైన స్థితిలో ఉన్నాం. ఈ వికెట్‌పై మా వాళ్లు ఎవరైనా 100 చేస్తే చూడాలని ఉంది.'అని అసలంక చెప్పుకొచ్చాడు. మరోవైపు ఈ సవాల్‌ను స్వీకరిస్తున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'ఇప్పటికే ఈ వికెట్‌పై చాలా ఆడాం. గత రెండు మ్యాచ్‌ల్లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. బ్యాట్, బంతితో మేం చేయాలనేదానిపై మాకు స్పష్టత ఉంది. మా తప్పిదాలను మేం గుర్తించాం. మా విజయానికి కావాల్సింది ఏంటో తెలుసుకున్నాం.ప్రత్యర్థి అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు వారికి క్రెడిట్ ఇవ్వాలి. వాళ్లు మా కంటే మెరుగైన ప్రదర్శన చేశారు. జట్టులో రెండు మార్పులు చేశాం. కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్ స్థానాల్లో రిషభ్ పంత్, రియాన్ పరాగ్ వచ్చారు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ టై కాగా.. రెండో మ్యాచ్‌లో శ్రీలంక 32 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. తాజా మ్యాచ్‌లో ఆ జట్టు విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుంటుంది. ఓడితే మాత్రం సమం అవుతోంది.





# ఆనందోబ్రహ్మకు సీక్వెల్

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.



# తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల

కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ

## -2కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన

కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.

# సౌతిండియా రికార్డ్.. సమంత పారితోషికం తెలిస్తే షాకే..

టాలీవుడ్ క్రేజీ కథానాయికల్లో సమంత ఒకరు. తొలిచిత్రం నాగచైతన్యతో నటించిన ఏ మాయ చేసావేతో కుర్రకారు హృదయాలను గిలిగింతలు పెట్టిన ఈ భామ అతి తక్కువ కాలంలోనే తెలుగులో అగ్రనాయికగా ఎదిగింది. టాలీవుడ్‌లో స్టార్ హీరోలందరితోనూ సమంత నటించింది. నాగచైతన్యతో ప్రేమ వివాహం తరువాత కూడా సినిమాల్లో ఈ అమ్మడు ఏ మాత్రం జోరు తగ్గించలేదు. అయితే నాగచైతన్య, సమంతల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే విడాకుల తరువాత కూడా సమంత చాలా సినిమాల్లో నటించింది. అంతేకాదు పుష్ప చిత్రంలో ఊ.. అంటావా.. మామ. ఊ..ఉ అంటావా మామ అంటూ ఐటెమ్ సాంగ్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. కాగా ఈ మధ్యలోనే మయోసైటిస్ అనే వ్యాదితో ఆమె ఆరోగ్యం దెబ్బతింది. దాంతో కొంతకాలం పాటు సినిమాలకు దూరంగా వుండి.. యోగా, మెడిటేషన్, మెడిసిన్స్.. ఇలా తనకు తను ధైర్యం చెప్పుకుని ఎంతో మనో నిబ్బరంతో ఆ వ్యాధి నుండి కోలుకుంది. ఇప్పుడు తాజాగా ఓ వార్తతో సమంత మళ్లీ హాట్‌టాపిక్‌గా మారింది. ఫ్యామిలీమాన్ వెబ్‌సీరిస్ తరువాత ఆమె నటిస్తున్న మరో వెబ్‌సీరిస్ సీటాడెల్ హానీ బన్నీ. ఇటీవల దీని టీజర్ కూడా విడుదలైంది. త్వరలో ఇది స్ట్రీమింగ్ కూడా కానుంది. సమంత ఈ వెబ్‌సీరిస్ కోసం 10 కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ చార్జ్ చేసిందట. ఇది హీరోయిన్స్ పారితోషికాల్లో సౌత్ ఇండియాలోనే సరికొత్త రికార్డ్. గతంలో కూడా సమంత తెలుగు సినిమాలకు అత్యధిక ఫీజునే అందుకుంది. అయితే ఏకంగా 10 కోట్ల పారితోషికం మాత్రం ఇంతవరకు ఏ హీరోయిన్ రెమ్యూనరేషన్‌గా తీసుకోలేదట. ఇప్పుడు ఈ టాపిక్ బాలీవుడ్‌లో కూడా హాట్‌టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియలో వైరల్‌గా మారింది.



# ప్రభాస్‌తో జతకట్టనున్న త్రిష..

## -16 ఏళ్ల తర్వాత వెండితెరపై హిట్ పెయిర్

యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్‌తో కొత్త సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నాడు . ఈ చిత్రానికి సంబంధించిన సన్నాహాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి 'స్పిరిట్' అనే టైటిల్‌ను కూడా ఖరారు చేశారు. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగ నటీనటుల ఎంపికలో బిజీగా ఉన్నాడు. అయితే టీమ్ నుండి అధికారిక సమాచారం రాకముందే, స్పిరిట్ సినిమాపై కొన్ని పుకార్లు షికార్లు చేయడం ప్రారంభించాయి. అందులో ఒకటి.. 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్‌కు జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తుందని అంటున్నారు. నటి త్రిష కృష్ణన్ గత 2 దశాబ్దాలుగా హీరోయిన్ గా రాణిస్తోంది. ఆమెకు ఇప్పటికీ హీరోయిన్ పాత్రలకు డిమాండ్ ఉంది. స్టార్ నటీనటులతోనూ ఈ సౌత్ క్వీన్ జోడీ కడుతోంది. ఇప్పుడు 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ రెడ్డి వంగ త్రిషతో చర్చలు జరుపుతున్నట్లు కొన్ని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక ప్రభాస్ ఇప్పుడు వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. 'కల్కి 2898 సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దీంతో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కొత్త సినిమాలను అంగీకరిస్తూ బిజీగా ఉన్నాడు ప్రభాస్. 'ది రాజా సాబ్' సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సందీప్ రెడ్డి వంగతో ప్రభాస్ చేతులు కలిపిన 'స్పిరిట్' సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.అర్జున్‌రెడ్డి', 'కబీర్‌సింగ్', 'యానిమల్' సినిమాల ద్వారా సందీప్ రెడ్డి వంగ తనదైన ముద్ర వేశారు. అయితే ఆయన సినిమాల్లో మహిళల పాత్రను కించపరిచేలా చూపించారనే విమర్శలున్నాయి. యానిమల్' విడుదలైనప్పుడు చాలా ప్రతికూల వ్యాఖ్యలు వినిపించాయి. దీంతో సందీప్ రెడ్డి వంగతో సినిమా చేయడానికి త్రిష ఒప్పుకుంటుందా అనే అనుమానాలు చాలానే ఉన్నాయి.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**